11

# యెజెబెలు

# అపవాది యొక్క మిషినెరీ

*మూల వాక్యము: 1 రాజులు 16:29–22:40*

సువార్త ప్రసంగీకుడు: మనమతని ఎలా వర్ణిస్తాం? అతనికి ఎలాటి లక్షణాలు ఉంటాయి? అతడు ఏమి చేస్తాడు? దేవుని వాక్య పరిచారకులకు క్రొత్త నిబంధనలో పరిశుద్ధాత్మ ఉపయోగించిన ప్రత్యేకమైన గ్రీకు పదాలను కలిపినట్టయితే,[1] ఒక పేరాగ్రాఫ్ నిర్వచనానికి వచ్చి చేరుకుంటాం:

> సువార్త ప్రసంగీకుడు క్రీస్తువంటి దైవజనుడు, ప్రేమతోను దృఢ విశ్వాసంతోను సువార్త యొక్క సంపూర్ణ సువర్తమానాన్ని ధైర్యంగా ప్రకటించేవాడు. లేఖనముల అధికారంచే అతడు పంపబడిన కేకయైయున్నాడు, సువార్తను స్వీకరించవలసిన అవసరతను గూర్చి అతడు తన శ్రోతలను హెచ్చరించువాడు దానిని అంగీకరించి దానియందే నడుచుకొనునట్లు అతడు దేవుని ఆహ్వానాన్ని అందిస్తాడు.

ప్రీచింగ్ యొక్క ఖచ్చితమైన ఏ సంగ్రహమైనా ఈ క్రింద పేర్కొనబడిన అవసరమైన మూల సూత్రాలను తాకవలసియుంటుంది: (1) ఆ మనిషి శీలం, (2) అతడు దాన్ని చెప్పు విధానం, (3) తాను నిమగ్నమైయున్న పని, (4) అతని పని యొక్క విశాలత, మరియు (5) అతడు అందించు సందేశం.

ఈ లక్షణాలన్నీ ఒకనియందుంచి, దైవికమైన పడికట్టును అతడు నిలుపగలిగినప్పుడు, దేవుని సంకల్పం యొక్క సారాంశాన్ని మనం చూస్తాం. ఏ క్రైస్తవుడైనా నిమగ్నుడై ఉండగలిగే అత్యున్నతమైన కార్యకలాపము సువార్త ప్రకటన.

దీనినుండి ఉద్భవించే ఒక ఆలోచనను వెంటాడడానికి, ఈ నాణెమును మనం వెనుకకు త్రిప్పి, అపవాది సేవకురాలిని చూద్దాం. ఆ వ్యక్తికి ఏలాటి స్వభావ లక్షణాలుంటాయి? కొన్ని మినహాయింపులతో, అతడు (ఆమె) సువార్త ప్రసంగీకునికి బద్ధ విరోధంగా ఉంటాడు (ఉంటుంది). వారి వర్ణన కొంతమట్టుకు ఈ క్రింది విధంగా ఉంటుంది:

> అపవాది ప్రసంగీకుడు సాతానువంటి మనిషి, శ్రోతల అభీష్టానికి వ్యతిరేకంగా కూడ అంగీకారాన్ని డిమాండ్ చేస్తూ, పాపము మరియు చెడుగు యొక్క సంపూర్ణ సందేశాన్ని ధైర్యంగా ప్రకటిస్తాడు. అతడు అపవాదికిని వాని దూతలకును జతపనివాడైయుండి, దుష్టత్వం జరిగించ మనస్సును త్రిప్పి, ప్రేరేపించ పంపబడినవాడై

ఉంటాడు. అపవాది సందేశాన్ని అంగీకరించుమని వాడు వారిని నిర్బంధించుతాడు, అందులో నడవడానికిని యితరులకు ఉపదేశించడానికిని బలవంతపెట్ట జూస్తాడు.

ఈ రెండు నిర్వచనాలు లోకంలో ఎడతెరిపి లేకుండ రేగుతూ ఉన్న ఆత్మసంబంధమైన సంఘర్షణను మనకు గుర్తుచేస్తాయి. అది అంతములేని రణరంగమైయుంది, అది అనుదినపు ఆర్మోగెద్దోను – మేలు కీడుల మధ్య ఎడతెగని పోరైయుండి మనలో ప్రతి ఒక్కరు పోరాడుతూ అందరు అటు గెలుస్తునూ లేక ఓడిపోవడాన్ని కనుపరుస్తుంటాం. ఈ రణరంగంనుండి ఏ ఒక్కరూ సాకుతో తప్పుకోలేరు. స్వకీయ స్వేచ్ఛా చిత్తము అనే స్థితిలోనికి త్రోయబడి, ఎల్లప్పుడు మనం రెండు అభిప్రాయాలను ఎదుర్కొంటూనే ఉంటాం. ఈ రెండు రకాలైన సువార్తికులు జీవితంలో రెండు విధాలైన రోడ్లపై నిలిచి, రెండు వ్యతిరేక నిత్య గమ్యాలకు ప్రాతినిధ్యం నిస్తారు. ఈ ప్రసంగీకులు మనకు అన్ని రకాలైన పరిమాణాల్లోను ఆకారాల్లోను, అన్ని రకాలైన వ్యక్తిత్వాల్లోను, సామర్థ్యాలలోను అన్ని సమయాల్లో వివిధ మార్గాల్లో కన్పిస్తారు.

ప్రత్యేకించి మనం అపవాది పనివానిని గమనించుదాం, అయితే నిర్వచనంలో మనం తిరుగులాడే దానికి బదులు, వాస్తవమైన దైవిక రూప చిత్రానికి మరలుదాం. "ఒక ఉద్దేశాన్ని గ్రహింపజేయడానికి ఒక వ్యక్తియందు చూపడం శ్రేష్ఠమైన విధానమని" ఒక వ్యక్తి అన్నాడు. ఆలాటి వ్యక్తి ఉత్తర దేశపు ఏకఛత్రాధిపతుల మధ్య చిత్రింపబడ్డారు – ఒమ్రీకిని యెహూకు మధ్య వీరు నిలిచున్నారు – వీరిని అలక్ష్యం చేయకూడదు. ఈ పటాన్ని మనం స్క్యాన్ తీస్తుండగా, అపవాది సేవకుని మాంసము ఎముకలు మన వర్ణనలోనికి వస్తాయి, యెహెజ్కేలు యొక్క సమాధుల దొడ్డిలోనికి నరములు, కండరములు వచ్చినట్టు (యెహెజ్కేలు 37). అపవాది పురికొల్పడం ఎలా పనిచేస్తుందో భీతినిగొల్పే గ్రహింపును మనం చూస్తాం.

మనం చూచే పటం పురుషునిది కాదు, స్త్రీది – అసాధారణమైన స్త్రీ, అపవాది యొక్క ఉత్తరవాది, అత్యాశచే పిచ్చి ఎక్కిన స్త్రీ. ఆమె యెజెబెలే, మరెవరో కాదు. ఆమె పేరు రాచరికంతో పర్యాయ పదమైయుంది, ఆమె తూరు రాజైన ఎత్బయలు కుమార్తెయు, ఇశ్రాయేలు రాజైన అహాబు భార్యయునైయుంది. ఆమె ఇశ్రాయేలు రాజైన యెహోరాము తల్లియు, ఇశ్రాయేలు రాజైన అహజ్యా జేజియు, యూదా రాజైన యెహోరాము అత్తయునై ఉంది. తాను పాపపు ఊబిలోనికి వెళ్ళియున్న దానినిబట్టియు, యితరులను అందులోనికి దించాలనే తన అభిలాషను బట్టియు, ఆమెను మనం అపవాది యొక్క మిషినెరీ అని పిలిచాం. తన పనివారిలో ఏమి కావాలని అపవాది కోరుకుంటాడో దానికంతటికి ఆమె జీవితం మాదిరియై ఉంది.

ఉత్తర రాజ్యాన్ని తన బోధతో నింపడానికి చేసిన ప్రయాసల్లో ఆమె ఉపయోగించిన పద్ధతులు మన ప్రాథమిక అక్కరయై ఉంటుంది. దాదాపు ఇశ్రాయేలు దేశమంతటిని బయలుకు మోకాళ్లూనేలా చేయడానికి ఆమె ఒంటరి పోరాటం సాధనమైయ్యింది. తత్ ఫలితంగా, ఇశ్రాయేలు చరిత్ర అంతటిలో యెహోవా ఆరాధనకు మహా గొప్ప పతనాన్ని అహాబు ఏలుబడి తెచ్చింది.[2] ఏ కోణంనుండి చూచినా, దేశాన్ని భ్రష్టత్వానికి నడిపించడంలో యెజెబెలు విజయాన్ని సాధించినదని ఆలోచింపక తప్పదు. ఆమె దాన్ని ఎలా చేసింది? ఆమె ఉపయోగించిన టెక్నిక్ ఏమి?

# మండుతున్న ఆసక్తి

చెడుగును శక్తివంతంగా వృద్ధిచేయడంలో యెజెబెలు కనుపరచిన నిర్వివాదమైన లక్షణం ఏమంటే, మండుతూ అలసిపోని ఆసక్తి. విగ్రహ సంబంధమైన మతానికి ఆమె ఎక్కడో ఉండిన సభ్యురాలు కాదు; ఆమెకు స్థానికమైన సభ్యత్వమే ఉంది, అది ప్రత్యేకించినదియు, దృష్టి నిలిపినదియునై ఉంది. తాను ఎక్కడ నిలిచిందో, ఏమి చేయ తలపెట్టిందో ఆమె నెరిగినవారికందరికి తెలుసు. పైకి మాత్రమే భక్తి గలిగింది కాదు, బయలు దేవతారాధనంటే కొన్నిసార్లు ఉబలాటపడి, కొన్నిసార్లు కానట్టున్నది కాదు; తన వ్యక్తిత్వపు కేంద్ర స్థానములోనుండియే ఆ మతాన్ని వ్యాపింపజేయాలనే కోర్కెలు మానక వస్తున్నాయి.

ఉత్తర రాజ్యానికి ఆమె వచ్చిన కొద్ది కాలంలోనే, హీనమైన బయలు దేవతా మతానికి భయంకరమైన తీక్షణమైన ప్రతినిధియన్నట్టు దేశవ్యాప్తంగా తెలిసిపోయింది. యెహోవాయందు నమ్మికయుంచి ఇశ్రాయేలు మతాన్ని ఆచరించే ఎవడైనా యెజెబెలుతో పోరాడవవలసియుంటుంది.

చరిత్రకారుడైన జోసీఫస్ ప్రకారం, యెజెబెలు తండ్రియైన ఎత్బయలు (ఇత్‌బాలనియు లేక ఇతోబలస్[3] అనియు) అషేరుకు యాజకుడైయుండెను (16:31), అతడు తూరు సింహాసనమునధిష్ఠించెను. సీదోనీయుల దేవతయైన బయలుపై తనకున్న మక్కువ, తీవ్రమైన బయలు దేవతారాధకురాలుగా ఉండునట్లు తన కుమార్తెకు నేర్పించ అతడు ప్రేరేపితుడయ్యాడు. ఒక సత్యం నిశ్చయమయ్యింది: అతడు ఆమెకు ఉపదేశించి ఉండక పోయినట్టయితే, ఎవరో ఒకరు ఆమెకు నేర్పియుండాలి; నేర్పినవాడు బాగా నేర్పించాడు. ఎందుకంటె, ప్రతి ఒక్కరిని బయలుకు మ్రొక్కేలా[4] చేయ తలపెట్టినదై, తన మతాన్ని తప్ప మరి దేని పక్షముగా వాదించని కాగడాగా ఆమె నిలిచింది.

ఆమె మతం తన కుటుంబంనుండి వచ్చింది. తన భర్తయైన అహాబుకు ముందుగా ఆమె పని ఉంది. తీవ్రమైన ప్రేమతో ఆమె ఉత్తర రాజ్యానికి వచ్చింది – అది అహాబుపై కాదు, కాని తన అన్య దేవతయైన బయలుపై మక్కువతోనే వచ్చింది. తన మట్టుకు, రాజుతో వివాహమంటే, తన మతాన్ని చాటడానికి, వెంటాడడానికి ఒక అవకాశము, డబ్బు ఒనరు కలిగియుండడమైయుంది. గనుక, ఆమెను రాణిగా స్వీకరించడం అటు అహాబును అతని తండ్రియైన ఒమ్రీయు చేసిన బహు తప్పుడు నిర్ణయమైయుంది. అహాబు యెజెబెలుల సమ్మేళనం అనే పాపం యరోబాము బంగారు దూడల పూజను మించిన పాపంగా 16:31లో పరిగణింపబడింది:

> నెబాతు కుమారుడైన యరోబాము జరిగించిన పాపక్రియలను అనుసరించి నడుచుకొనుట స్వల్పసంగతి యనుకొని, అతడు సీదోనీయులకు[5] రాజైన ఎత్బయలు కుమార్తెయైన యెజెబెలును వివాహము చేసికొని బయలు దేవతను పూజించుచు వానికి మ్రొక్కుచునుండెను.

యరోబాము అనుసరించిన పాప క్రియలను అనుసరించుట “స్వల్ప కార్యమన్నట్టు” ఈ లేఖనం తెలుపుతుంది. –యెజెబెలుతో అతని వివాహము అంతకంటె హీనమైనది. అహాబు

వెనుకనున్న దురాత్మయైయుండిన ఆమె శక్తివంతమైన వ్యక్తియై ఉంది. మనం యిలా చదువుతాం: “తన భార్యయైన యెజెబెలు ప్రేరేపణచేత యెహోవా దృష్టికి కీడుచేయ తన్నుతాను అమ్ముకొనిన అహాబువంటివాడు ఎవ్వడును లేడు” (21:25).

అహాబు ఒక స్త్రీని వివాహం చేసికొనలేదు; ఒక మతాన్నే వివాహం చేసికొన్నాడు – దుష్టచేష్టల పరంపరతో కూడిన, హీనమైన మతమది. యెజెబెలును సంతోషపెట్టడానికి, అహాబు బయలు దేవతా ఆరాధన స్థలాన్ని ఏర్పరచవలసి వచ్చింది. అందులో ఒక గుడి, బయలుకు ఒక బలిపీఠము, బయలుకు ప్రతి భాగమైన (కౌంటర్‌పార్ట్) అషేరా అను దేవతాస్తంభమొకటి చేయించవలసి వచ్చెను (16:32, 33). స్వభావంలో బలీయమైన చిత్తముగల యెజెబెలు అను స్త్రీ, తన ఉద్దేశాలను నెరవేర్చుకొనునట్లు బలహీనమైన చిత్తముగల తన భర్తను యిటు అటు ఊగిసలాడిస్తుంది. ఆమెకు పని కావాలి, తన మార్గానికి అడ్డం ఏదీ ఉండకూడదు.

తన సమర్పణా అనుభవంనుండి క్రొత్త నిబంధన క్రైస్తవులు నేర్చుకోవచ్చు. క్రీస్తు యొక్క యాజమాన్యానికి సమస్తము భక్తితో సమర్పణ చేసేది సంఘము యొక్క నిజమైన ప్రధానమైన అవసరతయైయుండి, లోకవ్యాప్తంగా సువార్తను వ్యాపింపజేయునదైయుంది. యేసువారి శిష్యత్వపు ప్రమాణం ఉన్నతమైనదియు, కావలసినదియు:

> “ఎవడైనను నాయొద్దకు వచ్చి తన తండ్రిని తల్లిని భార్యను పిల్లలను అన్నదమ్ములను అక్క చెల్లెండ్రను తన ప్రాణమును సహా ద్వేషింపకుంటే వాడు నా శిష్యుడు కానేరడు” (లూకా 14:26).

భార్యగా, తల్లిగా, స్నేహితురాలిగా ఉండవలసిన యెజెబెలు యొక్క స్థితిని బయలుకు దాసోహం చెరిచింది. బయలు దేవతారాధన పుట్టించిన దుర్మార్గపు వ్యక్తి ఖచ్చితంగా యెజెబెలైయుంది. బయలు దేవతను ఆరాధించ మళ్లిన ఎవడైనా స్నేహితుడుగా మార్చబడతాడు, గొప్ప నరుడుగా కాదు. తన ఆరాధనకు యెజెబెలే ఒక రూపంగా మారిపోయింది.

క్రైస్తవులైనవారిని క్రైస్తవ్యం చెరుపదు. ఎందుకంటె దాని మొత్తమైన స్వభావమే, మానవ వ్యక్తిత్వంపై దాన్ని గొప్పచేయు ప్రయాసయే క్రీస్తునకు సమర్పించడమైయుండి ప్రేమించు తండ్రులు, తల్లులు, భార్యలు, భర్తలు, స్నేహితులను చేయడమైయుంటుంది. మన ప్రియులను మనం తక్కువగా కాదు ఎక్కువగా ప్రేమిస్తాం. వారిని సరిగా ప్రేమించ నేర్చుకుంటాం. మనం దేవుని అత్యధికంగా ప్రేమించవలసినట్టు ప్రేమించినప్పుడు, మనం ఒకరినొకరం, మరియు లోకాన్ని ప్రేమించవలసినట్టు ప్రేమిస్తాం.

## పాడుచేయు దోషం

అపవాది సేవకురాలుగా యెజెబెలు దోషాన్ని బహిరంగంగా ఆదరించడానికి కూడ ఉదాహరణయై ఉంది – అధోగతిని కలిగించే, దోషియని తీర్పు తీర్చబడే దోషం. బాధ్యతగల ప్రతి వ్యక్తికి ఉపదేశించే అవకాశాన్ని దేవుడు ప్రసాదించాడు (ఎఫెసీయులకు

6:1–4; సామెతలు 22:6), అయితే ఆయన సత్యాన్ని మాత్రమే ఉపదేశించు ఆనతిని హెచ్చరికగా యిచ్చాడు (యోహాను 8:32). గనుక, ఉపదేశించడమనేది తీవ్రమైన బాధ్యతయైయుంది. అది సరిగా చేయబడాలి, దాన్ని తేలికగా ఎంచకూడదు (యాకోబు 3:1, 2). ఉపదేశించే బాధ్యతను యెజెబెలు అంగీకరిస్తుంది, కాని అబద్ధాన్ని ఉపదేశించే భయంకరమైన కోర్కె కోరుకుంది, దుష్ట మతము, దేవుడు ఆజ్ఞాపించినదానికి భిన్నమైన (వ్యతిరేకమైన) దాన్ని బోధించ కోరుకుంది.

అపవాది మిషినెరీగా, ఈ పటంలో హృదయాన్ని పట్టి పెరికే కేకను మనం వింటాం: యెజెబెలు, బహుముఖ చాతుర్యంగల స్త్రీ, దోషాన్ని ఉపదేశించడానికి తన జీవితాన్ని అర్పించుకొంది! దేవుని పరిశుద్ధ సత్యాన్ని తెలియజేయడానికి తన సామర్థ్యాలను అలా అర్పించియున్నట్లయితే, ఆమెను ఒక కథానాయకిగాను, దేవుని ఖ్యాతి చావడిలో అభ్యర్థినిగాను మనం గుర్తించియుండేవారమే. అబద్ధాన్ని ప్రచారం చేయడానికి తన్నుతాను అప్పగించుకొన్నందున, మనం తనను తృణీకరిస్తాం, దూరంగా తొలిగిస్తాం, విసుగుచే మన పిల్లలకు ఆమె పేరు పెట్టడానికి నిరాకరిస్తాం. ఆమె తన జీవితాన్ని పడవేసికొనడం మాత్రమే గాక, తప్పుడు మతం కొరకు ఆమె దాన్ని పారవేసికొంది.

క్రీ.పూ. 14వ శతాబ్దంనుండి తేలిన యుగారిటిక్ మెటీరియల్స్‌నుండి, బయలు ఆరాధనను గూర్చి మనం ఎక్కువగా తెలిసికొంటాం.[6] సంవత్సరంలోని వర్ష సంబంధమైన వర్షములేని కాలాలపై బయలు దేవతారాధన ఆధారపడినట్లుంది – పాలస్తీనా ప్రాంతానికి అది ప్రత్యేకమైన విశేష లక్షణమై యుంటుంది. బయలు కట్టుకథ ప్రకారం, బయలు, అనాట్ అనేవారు సోదర సోదరీయు, ప్రేమికులునై యుంటారు. మాట్ అనే మృత్యు దేవత బయలుకు శత్రువైయుండి వాన్ని చంపి తినివేస్తాడు. భూమి తన పంటలను యిచ్చేలా బయలు చేస్తాడు గనుక, వాని మరణం నేలను ఎండజేసి వృక్షజాలం చనిపోయేలా చేస్తుంది. అనాట్ లేక అషేరా (అని పాత నిబంధన దాన్ని పిలుస్తున్నట్లు) (16:33), బయలుకొరకు వెదుక వెళ్లింది. మాట్ ఏమి చేశాడో దాన్ని కనుగొన్న మీదట, అది మాట్‌ను పట్టుకొని, వానిని చంపి, ముక్కలు ముక్కలుగా కోసి, వాని మాంసమును పక్షులు తినునట్టుగా పొలాలపై విరజిమ్మింది. మాట్ యొక్క ముక్కలు పొలాలపై చిమ్మబడిన మీదట, బయలు మరల బ్రదికి వచ్చాడు. ప్రేమికుల మధ్య లైంగిక సంబంధం భూమిపై వర్షం కురిపించడంవలన సారవంతం చేయబడి పంటలు పండుతాయి. ఈ విధంగా బయలు ఆరాధనలో అన్ని విధములైన, మతపరమైన వేశ్యాకార్యకలాపాలు లైంగిక దురాచారాలతో కూడినదైయుంది. ఈ మతంలో పిల్లల బలికూడా చేర్చబడి ఉండవచ్చు. ఈ మతం అధోగతికిని, కట్టు కథకును, అవినీతికిని నిలయమై – నమ్మదగని మతం, అత్యంతమైన రోతయు, దుష్టత్వంతో కూడినదైయుంది.

యెహోవా ఆరాధనను ఎత్తివేసి దాని స్థలంలో తన మతాన్ని పెట్టాలనే యెజెబెలు ఆలోచన పూర్ణంగా అర్థ రహితమైనదియు ఆమె కార్యములు బుద్ధిహీనమైనవియునై ఉన్నాయి. ఇశ్రాయేలు దేవుడును, సమస్త జనులకు దేవుడునైన యెహోవాను ఆమె ద్వేషించినట్లుంది. ఆయన ఆరాధనను లయపరచాలని ఆమె కోరినదై, దాన్ని నిజం

చేయడానికి తన శక్తిలో ఉన్న సమస్తాన్ని ఆమె ఉపయోగించింది. అనుదినం ఆమె లోకాన్ని ఎదుర్కొనక ముందు, దుష్టత్వమందు ముంచబడి ఉండవచ్చు.

నిజ దేవునియందలి భక్తిని ప్రకటించడం బహు జ్ఞానయుక్తమైనదియు, మెరుగు గలదిగా చేయునదై ఉంది. తప్పు విశ్వాసాన్ని ప్రకటించడం ఒకని సమయాన్ని బలాన్ని బహుగా వ్యర్థపరచునదై యితరులకు చేయు బహు చెడుగునైయుంది. నిజ దేవునియందలి భక్తి బహు తొందరగా అవసరమైనదియు నరునికి అతి పవిత్రమైన దీవెనయునైయుంది; మత సంబంధమైన దోషము అత్యంత చెడ్డదైన శాపమును, నరునికి బలహీనమైన తెగులునైయుంది. దేవునియందలి భక్తి రక్షించునది బాగు చేయునదైయుంది; భ్రష్ఠ మతము శిక్షార్హమైనదియు నాశనము చేయునదైయుంది.

ఆరాధించే మానవ కోరికను సాతాను తీసివేయలేదు; అయితే, కొంతవరకైనా, తప్పుడు మార్గంలో, భోగాసక్తిని తృప్తినొందించుటవలన ఆ కోరికను తీర్చగలదు. యెజెబెలు ద్వారా, దేవునియెడల ఉన్న మానవునిలోని సహజ వాంఛను అన్యదేవతల విగ్రహారాధనకు మార్చింది. దేవుని మార్గానికి బదులుగా దేవతలను మార్చి మానవ జనాంగాన్ని మలిన పరచి, అవమానించి, నీచపరచడమే దాని పని.

## చెడ్డ శక్తి

యెజెబెలు, అపవాది రాయబారిగా, తన మతానికి ఇశ్రాయేలులో స్థానం సంపాదించడానికి చెడ్డ శక్తిని ఉపయోగించింది. ఆమె ఉపదేశంతో రాజ్యపరమైన బలవంతం, యినుప గుప్పిలితో చేసిన హింసయు జతచేయబడ్డాయి.

ఇశ్రాయేలులోనికి ఆమె గొప్ప సామాగ్రితో వచ్చింది. ఆమె పరివారంలో 450 బయలు ప్రవక్తలు 400 యితర బయలు యాజకులున్నారు. వీరికి రాజ నగరునుండి పోషణ అందించబడుతుంది. ప్రజలను బయలు దేవత తట్టు బలీయమైన ప్రభావంతో ఇశ్రాయేలు దేశమంతట సంచరించడమే. వారి ఉపదేశము, బలవంతము దేశమంతటిలో కన్పించింది.

చట్టపరంగా రాజుకు జతగా – అతని భార్య ఉండాలే గాని రాజ్యపు ఏలిక కాదు – అయినా యెజెబెలు తను నమ్మిన బంటులచేత యెహోవా ప్రవక్తలనందరిని సంహరించునంతగా తన పలుకుబడిని ఉపయోగించింది (18:4–13).[7] దేవుని స్థానంలో ఆమె తన్నుతాను ఉంచుకొంది. ఎవరు బ్రదకాలో ఎవరు చావాలో అనే తీర్మానంలో తాను నిలిచియుంది. "యెహోవా ప్రవక్త ఎవడైనా మరణ పాత్రుడు, నేనతని కనుగొని నట్టయితే, అతడు చస్తాడు" అని తన రూలుగా చేసికొన్నట్టుంది. తన భయంకరమైన ఏలుబడిని కొద్దిమంది ప్రవక్తలు తప్పించుకొన్నారు. తన హత్య పన్నాగములచే దేవుని ప్రవక్తలలో అనేకులు చంపబడ్డారు.

ఓబద్యా అనే అహాబు సేవకులలో ఒకడు, వంద మంది ప్రవక్తలను గుహలో దాచి వారిని పోషించుతూ వచ్చాడు. ఈ విధంగా, అతడు ఆమె యొక్క కనికరములేని దాడులనుండి వారిని కాపాడాడు.

> ఈ ఓబద్యా ... యెజెబెలు యెహోవా ప్రవక్తలను నిర్మూలము చేయుచుండగా గుహలో ఏబదేసి మందిగా నూరుగురిని దాచి అన్నపానములిచ్చి వారిని పోషించెను (18:4; 18:13 కూడ చూడు).

కర్మేలు పర్వతముపై జరిగిన గొప్ప పోటీ అనంతరం, యెజెబెలు ఏలీయాను సహా చంప ప్రయత్నించింది, కాని అందులో ఆమె జయము పొందలేదు:

> ఏలీయా చేసినదంతయును అతడు ఖడ్గముచేత ప్రవక్తలనందరిని చంపించిన సంగతియును అహాబు యెజెబెలుకు తెలియజెప్పగా యెజెబెలు ఒక దూతచేత ఏలీయాకు ఈ వర్తమానము పంపించెను – "రేపు ఈ వేళకు నేను నీ ప్రాణమును వారిలో ఒకని ప్రాణమువలె చేయనియెడల దేవుడు నాకు గొప్ప అపాయము కలుగజేయును గాక" (19:1, 2).

ఇక్కడ మనమొక పాఠం నేర్చుకోవచ్చు. అపవాది బల ప్రయోగం చేస్తాడు, కాని క్రైస్తవులు అలా చేయరు. హింస ముచ్చట అటుంచి – దేవుని ప్రజలు ఎన్నడూ బలత్కారంతో అధికమైన ఒత్తిడికి గురి చేయరు. క్రైస్తవ్యమనేది "పట్టుకొని ఉపదేశించే" భక్తియై ఉంది, కాని వెలుపటినుండి భయభీతులు కలిగించి మతాన్ని ఒకని హృదయం లోనికి గట్టిగా ఒత్తేది కాదు. పాపిచే అది ఆశతోను యథార్థతతోను కోరుకొనబడకుంటే, ఆ మతం పొంద నొల్లపడదు. క్రీస్తునొద్దకు ఒకడు రాగలిగే ఏకైక మార్గం అతడు తన *సొంత హృదయంలో* విశ్వసించాలి (రోమా 10:10) సువార్తకు అతడు హృదయ పూర్వకంగా లోబడాలి (రోమా 6:17). ఎవనిచేతనైనా ఏ మాత్రమైనా బలవంత పెట్టబడినట్టయితే, దేవునికి హృదయపూర్వకమైన విధేయతను వ్యతిరేకిస్తుంది.

బస్తీలోని ముఖ్య రహదారిలోని దుకాణానికి స్కౌట్‌లో ఉన్న యిద్దరు యువకులు వచ్చారు. వారికి చెమటలు కారుతూ ఉంది, ఎలుగుబంటితో పోరాడుతున్నట్టు ముఖాలు జిడ్డుగా ఉండిపోయాయి. "మీ యిద్దరు యిక్కడ ఏమి చేస్తున్నారు?" అని గుమస్తా అడిగాడు. "మేము ఈ దినం ఒక మంచి పని చేస్తున్నాం. రోడ్డు దాటించడంలో మేము ఒక వృద్ధురాలికి సహాయం చేశాం" అని ఆ యువకుల్లో ఒకడు బదులిచ్చాడు. చిరునవ్వుతో, "నిజంగానా?" అని ఆ గుమస్తా అన్నాడు, "మీరు ఎంత మంచివారు. తప్పక, అది అంత కష్టమైన పని ఏమీ కాదు. మీరు ఎందుకు అంత ఉడికిపోయి చెమట్లు కక్కుతున్నారు?" అని అన్నాడు. "ఆమె వెళ్ళను యిష్టపడలేదు" అని వారిలో ఒకడు అతి సిగ్గుతో బదులిచ్చాడు.

యెజెబెలు బయలును సేవించిన విధమది – బలవంతంతో. బయలుకు మ్రొక్క నిష్టపడకపోయినా, బయలుకు మోకాళ్లూనునట్లు ఆమె జనులను బలవంతపెట్టింది. మరియు ఆమె దేవుని ప్రవక్తలను చంపింది. దేవునికిని సాతానుకును మధ్యగల ప్రాథమిక వ్యత్యాసాన్ని ఆమె తంత్రాలు నొక్కి చెప్పాయి. దేవుడు మానవ హృదయాన్ని గౌరవిస్తాడు, విశ్వాస ప్రేమలవలన నిర్ణయించుకొనే వ్యవధిని ఆయన యిస్తాడు. సాతాను అలా చేయడు, దేవుడు నిన్ను తన పరిచర్యకు వేడుకుంటాడు. అవసరమైతే, నీవు వానిని సేవించునట్లు అపవాది చేసికొంటాడు.

## క్రూరమైన స్వార్థపరత్వం

నమ్మ శక్యము కాని స్వార్థపరత్వంచే యెజెబెలు డామినేట్ చేయబడినట్టు (లోబరచు కొనబడినట్టు) కన్పిస్తుంది. లోకం తన చుట్టే తిరుగులాడుతున్నట్టు ఆమె నమ్మింది.

నిజంగా, యెజెబెలు స్వభావంలో మనం దీన్ని చూచినప్పుడు ఆశ్చర్యపడనక్కరలేదు. మనం అలా చూడకపోతే ఆశ్చర్యపడాలి. జీవితానికి స్వార్థం కేంద్రం కానట్టయితే ఒకడు అపవాదికి తన్నుతాను పూర్తిగా సమర్పించుకోలేడు. పాపం యొక్క కీలక ప్రశ్న స్వార్థపరత్వం. పాపి దేవుని మార్గమును కాక తన మార్గాన్నే కోరుకొనులాంటివాడే.

ఆమె జీవిత విధానము, ఆరాధన, దుష్టత్వానికి కట్టుబడియుండడం – తన భర్త కొరకు నాబోతు ద్రాక్షా తోటను సంపాదించడానికి, నాబోతును అతని పిల్లలను చంపడం యెజెబెలుకు సహజమే (21:15). ఒక కుటుంబం అంటే తనకు లక్ష్యం లేదు. మనుష్యులంటే ఆమెకు “విసరివేయబడే వస్తువులతో” సమానం. ఎవరైనా తన మార్గానికి అడ్డు వచ్చినట్టయితే, నల్లిని నలిపిన దానికంటె ఎక్కువగా వానిని నశింపజేయడానికి ఆలోచించును. ప్రజలు, సత్యము, మంచితనము అనేవాటి విలువను కానకుండ స్వార్థం ఆమె కండ్లను మూయించింది, “నేను” అనేదానితో తన బుర్రను నింపింది.

మరల, క్రైస్తవ్యానికిని అపవాది మతానికిని మధ్యగల మరొక వ్యత్యాసం స్వార్థ రాహిత్యము, స్వార్థపరత్వములో గోచరిస్తుంది. క్రీస్తు ప్రేమించి యితరుల కొరకు తన ప్రాణాన్ని దానంగా యిచ్చారు; క్రైస్తవులు యితరులను ప్రేమించి యితరుల కొరకు తన ప్రాణాన్ని దానంగా యిచ్చారు, క్రైస్తవులు యితరులను ప్రేమించి వారికొరకు ప్రయాసపడతారు. భక్తిహీనులు డిమాండ్ చేస్తారు, పట్టుకుంటారు; వారు భయపెడుతారు, చెలాయించుతారు, బల ప్రయోగం చేస్తారు. మానవాళికి సేవ చేసేలా క్రీస్తు తన శిష్యులకు అభ్యాసమిచ్చారు. మానవ జాతిచేత ఎలా ఊడిగం చేయించుకోవాలో, తమ స్వంత మార్గాలను ఎలా వెదకాలో వాటిలో అపవాది తన శిష్యులను తర్ఫీదు చేస్తాడు.

యెజెబెలు తన కొరకు జీవించడానికి అలవాటుపడింది; తన పనివారిలో అపవాది కోరే ప్రధాన ప్రదర్శనగా ఆమె ఉంది; పాపము, స్వార్థపరత్వం యొక్క స్వభావం ఎలాగుంటుందో దానికి ఆమె ఉదాహరణగా నిలిచింది. “నేను” అనే మాటచేత ఆమె మతం యొక్క లక్షణాన్ని తెలుపవచ్చు.

## స్థిరమైన అవిధేయత

తన జీవిత అంతంవరకు యెజెబెలు యొక్క శీలం మానక దుష్టత్వంగా ఉండిపోయింది. ఆమె ఎన్నడూ మారుమనస్సు పొందలేదు, దేవునివైపుకు, సత్యంవైపుకు ఆమె మళ్లనేలేదు. దోషాన్ని నమ్మడంచేత ఆమె హృదయం కఠినమైపోయింది, పాపము యొక్క భ్రమ దాన్ని కఠినం చేసింది. నిజ దేవునిగూర్చి నేర్చుకునే అవకాశాలు ఎన్నో తనకు వచ్చాయి, కాని అవి కేవలం మురికియైనట్టు వాటిని పడవేసింది, వెంటనే వాటిని త్రోసివేసింది. దేవుడు ఆమె మార్గానికి అడ్డుగా వచ్చాడు అయినా ఆమె లక్ష్యం చేయలేదు. దేవుని ప్రవక్తలు ప్రకటించగా వినే అవకాశం ఆమెకు వచ్చింది, కాని ఆమె ఆలకించ

నిరాకరించింది. తన కండ్లు మూసికొని చెవులను వినకుండ చేసి, సత్యాన్ని అంగీకరించ తన హృదయానికి అనుమతియ్యలేదు.

ఇశ్రాయేలు అంతటిలో, కర్మేలు పర్వతం మీద జరిగిన పందెమును తిలకించడానికి యెజెబెలు ఆహ్వానింపబడింది, మరియు నిజ దేవుడు ఎవరు అనే విషయంలో శాశ్వతంగా ఆమె తన మనస్సులో తీర్మానించుకొంది (1 రాజులు 18). ఆమె వెళ్ల నిరాకరించింది. తన మనస్సులో నిశ్చయించుకుంది, వాస్తవాలచే ఆమె కలతపడ నిష్టపడినట్టు లేదు!

1 రాజులు 20:1–4లో, బెన్హదదును ముప్పది యిద్దరు యితర రాజులును షోమ్రోనును ముట్టడివేసినట్టు మనం చదువుతాం. షోమ్రోను ఓటమి ఖాయమయ్యింది. తన భార్యలను, పిల్లలను, వెండిని, బంగారమును బెన్హదదు కొనిపోవునట్టు అహాబు అంగీకరించాడు. అహాబు చేసిన ఆ తీర్మానం యెజెబెలును ఎలా బాధించిందో! నిరీక్షణ అంతా నశించిపోయింది; ఆమె మిగిలిన అహాబు యొక్క అంతఃపురముతో యుద్ధ ఖైదీలుగా బెన్హదదుకు అప్పగించబడ్డారు. తరువాత, బెన్హదదు చేతిలోనుండి యెజెబెలును అహాబు యితర భార్యలను యెహోవా విడిపించినప్పుడు, దానికి ఆమె ఏ విధమైన అభినందనను చూపలేదు. బయలు అనబడే ఆమె దేవత తన్ను రక్షించలేకపోయింది. అన్యరాజు చేతిలోనుండి యెహోవా విడిపించిన సంగతి తనకు తెలుసు, కాని తగరపు కప్పు వర్షపు చినుకులను నెమ్మదిగా తరిమివేసినట్టు, కఠినమైన తన హృదయం సత్యాన్ని తరిమివేసింది.

తాను జరిగించిన హత్యలనుబట్టియు, దేవుని మతపరమైనవియు నైతికపరమైనవియు నైన చట్టాలను అతిక్రమించినందుకు, భయానకమైన దేవుని తీర్పు ఆమెకు వ్యతిరేకంగా ప్రకటింపబడింది. యెజ్రెయేలు గోడప్రక్కన కుక్కలు ఆమె శరీరాన్ని తినివేస్తాయి. తరువాత, యౌవనుడైన ప్రవక్త యెహూను రాజుగా నియమించి, దేవునినుండి తనకు అప్పగింపబడిన పనిని ముగించుమని ఆదేశింపబడ్డాడు:

> "కాబట్టి నా సేవకులైన ప్రవక్తలను హతము చేసినదానిని బట్టియు, యెహోవా సేవకులందరిని హతము చేసిన దానినిబట్టియు, యెజెబెలునకు ప్రతికారము చేయునట్లు నీవు నీ యజమానుడైన అహాబు సంతతివారిని హతముచేయుము. ... యెజెబెలు పాతిపెట్టబడక యెజ్రెయేలు భూభాగమందు కుక్కలచేత తినివేయబడును" (2 రాజులు 9:7–10).

ఈ ప్రవచనం సవివరంగా నెరవేర్చబడింది. అహాబు మరణానంతరం పదకొండు సంవత్సరాలకు, రాజ గృహంమీద యెహూ దయలేకుండ పగతీర్చుకున్నాడు. దేవుని తీర్పు అనే రైలుబండి స్టేషన్‌లోనికి వచ్చియుండగా, ఆమె తన ముఖమునకు రంగు పూసికొని శిరోభూషణములు ధరించుకొని కిటికీలోనుండి కనిపెట్టి చూస్తుంది (2 రాజులు 9:30–32). అతడు సమీపించగా, ఆమె అతని చూచి – "నీ యజమానుని చంపినవాడా, జిమ్రీ వంటివాడా, నీవు సమాధానముగా వచ్చుచున్నావా?" అని అడిగింది.[8] అతడు తల ఎత్తి కిటికీ తట్టు చూచి – "నా పక్షమందున్నవారెవరని" అడుగగా (31 వ.). ఇద్దరు ముగ్గురు పరిచారకులు పైనుండి తొంగి చూచారు. "దీనిని క్రిందికి పడద్రోయుడని" యెహూ ఆజ్ఞ యిచ్చాడు (32 వ.). వారు తడబడకుండ లోబడ్డారు. యెజెబెలు తన రథము ఎదుట పడింది.

గుర్రములచేత అతడు దాన్ని త్రొక్కించాడు, దాని రక్తము కొంత గోడమీదను గుర్రములమీదను చిందింది. దాదాపు ఒక గంట తరువాత, చనిపోయింది రాజకుమార్తెయని గుర్తుచేసికొని, దాని పాతిపెట్టడానికి యెహూ ఆజ్ఞాపించాడు; సైనికులు వెళ్లి వెదకినప్పుడు, దాని కపాలమును పాదములును, అరచేతులును తప్ప మరేమియు కనబడలేదు. ఈ సంభవం వెంట మనం యిలా చదువుతాం,

> వారు తిరిగి వచ్చి అతనితో ఆ సంగతి తెలియజెప్పగా అతడిట్లనెను, " 'ఇది యెజెబెలని' యెవరును గుర్తుపట్టలేకుండ 'యెజ్రెయేలు భూభాగమందు కుక్కలు యెజెబెలు మాంసమును తినును. యెజెబెలుయొక్క కళేబరము యెజ్రెయేలు భూభాగమందున్న పెంటవలె నుండును అని తన సేవకుడును తిష్బీయుడునగు ఏలీయాద్వారా యెహోవా సెలవిచ్చిన మాట చొప్పున యిది జరిగెను' " (2 రాజులు 9:36, 37; 1 రాజులు 21:23 చూడు).

దేవుని తీర్పు సంపూర్ణంగా ఆమెకు విరోధంగా నెరవేర్చబడింది. తన ఘోరాతి ఘోర మరణంవరకు యెజెబెలు కఠిన హృదయాన్ని నిలబెట్టుకుంది. తన దుష్టత్వానికి కడపటి కాసు చెల్లించేవరకు అపవాది పనికి ఆమె నమ్మకంగా ఉంది.

బుద్ధి సూక్ష్మతగల అపవాది పనివాడు తన ఉద్దేశాలకు అంతంవరకు నమ్మకంగా ఉండాలి. తాత్కాలికమైన కఠిన హృదయాన్ని అతడు కలిగియుండలేదు. తన జీవిత కాలంమట్టుకు రోగిష్టియైన తన హృదయాన్ని అతడు ప్రదర్శిస్తునే ఉండాలి. అతని జీవితం సంపూర్ణ సమర్పణను కనుపరచవలసియుంది. కొంత కాలం ఒకడు అపవాదిని సేవించి అతడు తన ముఖము త్రిప్పుకొని – దేవునివైపు తిరిగి ఆయనను సేవింప నారంభించినట్టయితే – ఆ మార్పు అపవాదిని వెంటాడడంలో ఉన్న తప్పును యితరులకు చూపుతోంది. హింసించుతున్న సౌలు, హింసింపబడిన పౌలుగా మారినప్పుడు, అపవాది విలువైన తన సేవకుని పోగొట్టుకున్నాడు, బహు ఫల భరితుడైన మిషనెరీని దేవుడు పొందాడు. తన దుష్ట జీవితం యొక్క చేదైన ఫలితాలను అనుభవించేవరకు అపవాదిని సేవించడంలో కొనసాగినవాడు అపవాదికి మహా గొప్ప ప్రకటనయై ఉంటాడు.

దుష్టత్వంలో మరణంవరకు నడవడమనేది యెజెబెలు సమర్పించిన సేవయైయుంది. ఆమె సత్యానికి ఎన్నడే చోటివ్వలేదు. మరణం ఆమెను సమీపించినప్పుడు, దేవునిపట్ల తిరుగుబాటుతో కూడిన హృదయంతో, కన్నులో కన్నువేసి ఆమె దాన్ని చూచింది. పాప భరితమైన తన హృదయాన్ని నిత్యత్వపు ఊపిరి సహితము దాన్ని సాధుచేయజాలక పోయింది.

## ముగింపు

యెజెబెలు యొక్క విగ్రహ సంబంధమైన సువార్త చేసే పద్ధతులను చూచిన తరువాత, ఆమె ఫోటోగ్రాఫ్‌ను క్రింద ఉంచి మనం ఏమి నేర్చుకొన్నామో ఆలోచించుదాం. ఈ సజీవమైన రంగులను, రక్తమాంసాల స్నాప్‌షాట్‌ను చూడడం అంత రమ్యంగా ఉండలేదు. దోషాన్ని, స్వార్థపరత్వాన్ని, అనవసరమైన బలత్కారము, దుష్ట హృదయాన్ని మనం చూచాం. సువార్త ప్రకటనలో ఏమి చేయబడకూడదో ఆ పటం మనకు గుర్తుచేస్తుంది. మనం

దోషంపట్ల కాదు సత్యంపట్ల తీవ్రతగలవారమైయుండాలి. సత్యాన్ని ప్రేమించి, జీవించి దానికొరకు పాటుపడాలి, విగ్రహ సంబంధమైన దానికొరకు కాదు. స్వార్థ రహితమైన క్రీస్తు తత్వాన్ని మనం తీసికోవాలి, ఎన్నడూ బలవంతం చేయడమో, ఒత్తిడి చేయడమో కూడదు. క్రీస్తు నొద్దకు రమ్మని ఎవరినే బలవంత పెట్టకూడదు. మనం వారికి ఉపదేశించాలి, అవును. అయినప్పటికి క్రీస్తు చిత్తానికి లోబడమని సుత్తితో వారిని కొట్ట కూడదు. ఇతరులను వేడుకొంటాం, కాని వారిని అభిసంధానించకూడదు. మనం తప్పు అయినప్పుడు, మారుమనస్సు పొంద మనకు సవ్వాలు వచ్చింది, సున్నితంగా ఉంచుకొని హృదయాలను ప్రభువు ఎదుట తెరిచియుంచుదాం.

దేవుని గూర్చిన సత్యమునెరిగి, ఆయనకు అప్పగించుకొని, దేశం ఎదుట మాదిరి ఉంచలేని దుస్థితిలో యెజెబెలు నిలిచియుండడం ఎంతటి విషాదకరం! తూరులో తాను పెంచబడిన యథార్థ దైవము కాని స్థితిలో తాను చనిపోవడం ఎంత విపత్కరం! శతాబ్దాలలో, సత్యాన్ని నిరాకరించడంలో ఎంతమంది ప్రజలు యెజెబెలుతో చేతులు కలిపి, వెలుగును గాక దోషమనే చీకటిని ప్రేమించియుంటారు?

యెజెబెలు తన దుష్ట మార్గాలనుండి మరలి నిజ దేవునియందు నమ్మికయుంచేలా నిర్బంధించబడేలా ఇశ్రాయేలు యూదా రాజులు నడుచుకొనకపోవడం ఎంత అవమానకరం! ఇశ్రాయేలును విగ్రహారాధనలో అంత బలీయమైన చేతితో దించకుండ ఆపడానికి వారికి యెహోవాయందు కావలసిన ప్రేమ లేకపోవడం విషాదకరం.

ఈ విధంగా యెజెబెలు యొక్క జీవిత గాథ మరణముతో నడకయైయుంది. తాను జీవించుచుండగనే మృతిపొందింది, మరియు తన మరణము బహు చెడ్డదైన మరణమై ఉంది. యెజెబెలు యొక్క జ్ఞాపకమే దుష్టత్వానికిని, అవినీతికిని పర్యాయ పదమైయుంది (ప్రకటన 2:20). దోషంకొరకు బ్రదకడం – కపటం, అంధకారపు విగ్రహ సంబంధమైన కర్మకాండ అనేవి – ఆమె జరిగించినట్టు చేయడం నరకాన్ని ఆహ్వానించడమే అయ్యుంటుంది. ఈ మార్గాన్ని ఎవరు కోరుకుంటారు? ఈ జీవితం భయంకరమైనది, దాని అంతం దానికంటే చెడ్డది. క్రైస్తవ మిషినెరీ యొక్క జీవితం కొన్నిసార్లు కష్టంగా ఉంటుంది, పని విరమణ యొక్క లాభాలు “ఈ లోకాన్ని దాటినవైయుంటాయి.” అపవాది మిషినెరీ జీవితం చెడుగుచేత పాడుచేయబడింది. మరియు దాని ముగింపు దేవుడు లేకుండ చనిపోయే క్షణం భయానకమైనదై, దేవుని తీర్పు శాసనం క్రింద వెడలి పోవునదై ఉంటుంది.

వాని మిషినెరీలకు అపవాది దైవికమైన ప్రతిదండన అనే నాణెములలో జీతమిస్తుంది. ఒక విధంగా, వాని మిషినెరీలు వారి ప్రయాసలకు వారే జీతమిచ్చుకోవాలి. ఎందుకంటె వారు – అపవాది కాదు సుమీ – ఏదో ఒక దినాన మరణించి తమ కార్యములకు లెక్క చెప్పడానికి దేవుని ఎదుట నిలిచే దినమొకటి ఉంది. నీవు ఒకనికొరకు పనిచేసి నీ ప్రయాస అంతంలో నీ కార్యములకు నీవే జీతం యిచ్చుకొనడాన్ని నీవు ఎంతగా యిష్టపడతావు? యెజెబెలు కనుగొన్న రీతిగా, తనకొరకు పనిచేయడంలో వాని సేవకులు వారి జీతాలు వారే చెల్లించుకొనవలసిందిగా అపవాది కోరతాడు.

అంతంలో, యెజెబెలు ప్రతి చెడు కార్యమునకు ఉదాహరణగా నిలుస్తుంది – దాని జీవితం, దాని శీలం, ఇతరులమీద దాని ప్రభావం, అన్నిటికి మించి, దాని నిరీక్షణ లేనితనం. ఆమె జీవితం ఏమి చేయకూడదో అనేదానికి జ్ఞాపకార్థ చిహ్నంగా నిలుస్తుంది, ఆలాటి తప్పు మరెవరు చేయకూడదని గుర్తు చేస్తుంది.

ఆమె పుర్రె, చేతులు, పాదములు యెజ్రెయేలు భూభాగం మీద పడవేయబడడాన్ని గూర్చి మనం ఆలోచిస్తుండగా, రోమా 6:23 మాటలే తన సమాధిమీద వ్రాయబడేలా మనం సలహా యిస్తాం. అపవాది పనికి తమ్మును తాము అర్పించుకున్న ప్రజల కందరికి యివ్వబడే బహుమానాన్ని వర్ణించే మాటలవి: "పాపమునకు వచ్చు జీతము మరణము, ..." తన యజమానుడైన సాతానుకొరకు యెజెబెలు చేయగలిగినదంతా చేసింది. ఆమె జీతమేమి? మరణం!

**నేర్చుకొనవలసిన పాఠం:**
**అపవాది యాపిల్స్ అన్నీ కుళ్లిపోయినవే.**

---

సూచనలు

[1]ఇందులో చేర్చడానికి నేను ఎన్నుకున్న పదాలు *euaggelizo, kataggello, kerusso, laleo, parresiazomai, pleroo,* and *parakaleo.* నా అంచనాలో, క్రొత్త నిబంధన ప్రీచింగ్‌ను నిర్వచించడానికి పరిశుద్ధాత్మ వాడుకున్న కీలకమైన పదాలు యివి. [2]యూదుల చరిత్రలో అహాబు పాలన మలుపు తిరుగు పాయింట్లైయున్నాయి. ఈ కాలంలో నిజంగా తీర్మానమైన "లోకపు యుద్ధాల్లో" ఒకటి జరిగింది. అది బయలుకును యెహోవాకును మధ్య జరిగిన యుద్ధం. (H. D. M. Spence and Joseph S. Exell, gen. eds., *Pulpit Commentary* [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1915; reprint ed., New York: Funk & Wagnalls Co., 1950], vol. 5, *First Kings,* by J. Hammond, 373). [3]"... ఫిలెసీ అనే తన సహోదరునిచే [అసెరీమస్] చంపబడ్డాడు. అతడు యాభై సంవత్సరాలు జీవించినా, రాజ్యాన్ని చేపట్టి ఎనిమిది నెలలపాటు ఏలుబడి చేశాడు: అతడు అషేరా యాజకుడైన [ఎత్బయలు] ఇతోబాలస్‌చే చంపబడ్డాడు. ఇతడు ఇరవై రెండు సంవత్సరాలు ఏలాడు: ఇతని తరువాత తన కుమారుడైన బడెజోరస్ అనేవాడు వారసుడయ్యాడు ..." (Josephus *Against Apion* 1.18). [4]ఈ దేవత Melqart అని పిలువబడినట్టు మనం నమ్మవచ్చు. పాలస్తీనీయుల సారవంతముగానుండు దేవత బయలుకు యిది తూరీయుల పిలుపైయుంటుంది. [5]"సీదోనీయులు" అనేది ఫినేకీయులకు పర్యాయ పదంగా భావించబడాలి. సీదోను పాత నిబంధనలో ఫినీకె యొక్క ముఖ్య పట్టణంగా కన్పిస్తుంది, తరచుగా ఆ పేరు దేశమంతటికి వర్తింపజేయబడింది. ఫినీకేకు రాజధాని నగరం తూరు. [6]ఈ విషయాలలో కొన్ని J. B. Pritchard, ed., *The Ancient Near East: An Anthology of Texts and Pictures* (Princeton, N.J.: Princeton University Press, 1965), 92-118లో తర్జుమా చేయబడ్డాయి. [7]"ఏలీయాయు కర్మేలు పర్వతంనొద్ద అతనితో నిలిచిన జన సమూహముచే బయలు ప్రవక్తలు చంపబడగా, యెజెబెలు దేవుని ప్రవక్తలను చంపడంలో తప్పేముంది?" అనే ప్రశ్న అడుగవచ్చు. ఈ ప్రశ్నకు బదులిస్తుండగా పలు ఆలోచనలు మనస్సులో ఉంచుకోవాలి. మొదట, దేవుని ప్రవక్తలను చంపడానికి యెజెబెలు బయలు ప్రవక్తలను పంపగా బయలు ప్రవక్తలే ఆ పనిని జరిగించియుండవచ్చు. గనుక, వారిని హంతకులుగా భావింపబడవలసియుంటుంది. రెండవది, బయలు మతం ఊహించగల అతి చెడ్డదైన తప్పు మతమైయుంది. అన్ని రకాలైన లైంగిక అపవిత్రతయు, పిల్లలను బలి అర్పించుటయు ఆ ఆరాధనలో చేర్చి అది బహిరంగంగా ఆదరిస్తుంది. ఈ పాపములన్నీ పాత నిబంధన చట్టం క్రింద శిక్షార్హమైన నేరాలే, వాటికి మరణ దండన విధింపబడవలసియుంది. మూడవది, వ్యర్థమైనవియు, బుద్ధిహీనమైనవియునైన పాపములలోనికి ఇశ్రాయేలును నడిపిస్తున్న అబద్ధ ప్రవక్తల బాధింపును అంతరింపజేయుమని దేవుడిచ్చిన నేరైన ఆజ్ఞక్రింద

ఏలీయా ఉన్నాడు. దేవుని ప్రవక్తలను హత్య చేయడానికి యెజెబెలు తన రాయబారులను పంపడం నిజమైన దేవుని సేవకుడైన ఏలీయాకు మరణ దండనకై పిలుపు యివ్వబడింది. ఈ విధంగా బయలు ప్రవక్తలు తమ తీర్పును నేరుగా దేవునినుండి పొందియున్నారు; తరువాత యెజెబెలు కూడా దాన్ని పొందింది. [8]ఈ దృశ్యం యొక్క మంచి సంగ్రహాన్ని ఒక పేరాగ్రాఫ్‌లో James Burton Coffman రాశాడు: "ఆమె మరణ దినంవరకు తన రాణి యొక్క వేషాన్ని ఆమె నిలుపుకొంది; మరియు ఆమె తన పదవి యొక్క నిండు రాజరికంలో, తన ముఖానికి రంగువేసికొనడం, శిరో భూషణములను ధరించుకొనడం (ఆమె కిరీటం ధరించుకొని యుండవచ్చు) అనే ఆచార సంబంధమైన అలంకరణలలో ఆమె చనిపోయింది. యెహూను నరహంతడుడని, మరొక జిమ్రీ అని, తన సొంత కార్యాలకు జిమ్రీ స్వయంగా దండన అనుభవించాడని అతనికి గుర్తు చేసింది" (James Burton Coffman, *Second Kings* [Abilene, Tex.: ACU Press, 1992], 124).